విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

# సఫాయిూ మిత్ర సురక్ష నిబంధనల అమలు తప్పనిసరి: కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్:** సఫాయిూ మిత్ర సురక్షా ఛాలెంజ్ పథకం అమలులో భాగంగా దేశ వ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్ కార్మికుల రక్షణకై కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. భూగర్భ డ్రైను కార్మికులు, డీ స్లెడ్జింగ్ ఆపరేటర్లకు అందుతున్న వివిధ రక్షణా ఉపకరణాలు, సౌకర్యాల గురించి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నగర పాలక సంస్థ అందించిన యూనిఫామ్, చేతి తొడుగులు, హెల్మెట్, షూస్, మాస్క్ లను తప్పనిసరిగా ప్రతీ కార్మికుడు వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాల నివారణకై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ డ్రైను పనులలో భాగంగా మ్యాన్ హోల్స్ శుభ్రతకై యంత్రాలను మాత్రమే వినియో గించా లని సూచించారు. ప్రభుత్వం సూచించిన అన్ని రక్షణా నిబంధ నలను పాటిస్తూ, స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని కమిషనర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈలు సంజయ్, చంద్రయ్య, ఏ.ఈ మాధవి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యా అమృత్ మహోత్సవ్ ప్రాజెక్టులు

**విశాలాంధ్ర - నెల్లూరు సిటీ:** రాష్ట్ర స్థాయిలో దీక్ష యాప్ నందు విద్యా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రాజెక్టును తయారు చేశారు. ఈ ప్రాజెక్టును దీక్ష యాప్ లో అప్లోడ్ చేశారు. ఇందులో వీరు నిత్యం తరగతి గది నందు ఎదుర్కొనే సమస్యను ఎంచుకొని, దాన్ని సాధించేం దుకు, లక్ష్యాలను రూపొం దించుకుని, వాటిని సాధించేందుకు యాక్షన్ స్టెప్స్‌తో కృత్యా లు చేసి వారు ఆ సమస్య నుండి బయట పడేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగ పడుతుంది. ఈ ప్రాజెక్టు తయారీ లో మన జిల్లా నుండి 4971ప్రాజెక్టులు చేయగా వాటిలో రాష్ట్రస్థాయిలో రెండు ప్రాజెక్టులు ఎంపిక కాబడ్డాయి. అవి లక్ష్మీ కలువాయి మండలం, కీర్తన కొడవలూరు మండలం రాష్ట్రస్థాయిలో 26 జిల్లాలలో 15 ప్రాజెక్టులు ఎంపిక చేయగా వాటిలో రెండు ప్రాజెక్టులుమన జిల్లానుండి ఎంపిక కావడం గర్వకారణమని, దీనికి కృషి చేసిన ఉపాధ్యాయులను దీక్ష టీం ను జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని ,అడిష నల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి విద్యావిషయక పర్యవేక్షణ అధికారి జి సుధీర్ బాబు తదితరులు అభినందించారు.

## బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తున్న సీఎం: మెట్టుకూరి

**విశాలాంధ్ర- నెల్లూరు:** కలిగిరి మండలంలోని అనంతపురం గ్రామంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు కూరి చిరంజీవి రెడ్డి ఆయన నివాసంలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై. యస్ జగన్ మోహనరెడ్డి అభివృద్ధి, సంక్షేమ లో గత ప్రభుత్వం కంటే. వంద రేట్లు ఎక్కువ పథకాలు ఇస్తున్నారని పాద యాత్రలో ఇచ్చిన హామీలు కాకుండా చెప్పనవి కూడా పథకాలు అమలు చేశారని, విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థలు, గ్రాడ్యుయేట్, ఏమ్మల్సి ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు, మైనారటీలకు ఎక్కువ అవకాశాలు కల్పించారని అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ని రాబోయే ఎన్నికల్లో మరొక సారి గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి, పల్లాల కొండా రెడ్డి, మైనార్టీ నాయకులు, భవాని,వెంకీ, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారుల పై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-నెల్లూరు సిటీ:** భూఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తుల పై తగు చర్యలు తీసు కోవాలని ఆత్మకూరు మండలం కరటంపా డు గ్రామస్తులు పొదల కూరు కామాక్షమ్మ, నాగూరు అమ్మాజీ లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము కుమ్మర కులస్తులమని, తమ పూర్వీకుల నుంచి వంశ పారపర్యంగా తాము మట్టి ద్వారా పలు రకాల పనిముట్లు చేసి, విక్రయించు కుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమ గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిలో మట్టిని సేకరించి పనిముట్లు తయారు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కంట్రోల్ రూమ్ తో మెరుగైన సేవలు సాధ్యం: కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్:** నగర పాలక సంస్థ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పా టుతో నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమ వుతుందని కమిషనర్ హరిత వెల్లడిం చారు. కార్యా లయంలో జరుగు తున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివిధ విభాగాల నిర్మాణ స్థాయి అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిష నర్ మాట్లా డుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న కంట్రోల్ కేంద్రంలో నగర వ్యాప్తంగా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనుల పర్య వేక్షణ, నగర పాలక సంస్థ అన్ని విభాగాల సమావేశాలు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలు, విపత్తు నిర్వహణ కేంద్రం, స్పందన పరిష్కార వేదిక, నగర పాలక సంస్థ సమాచార విభాగం వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహిం చను న్నామని తెలి పారు. నాణ్యమైన ప్రమాణాలతో నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయా లని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కమిషనర్ వెంట ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్ కుమా ర్, సంజయ్ పాల్గొన్నారు.

## చల్లాయానాదుల పూరిళ్లు దగ్ధం

### - రూ.50 వేలు ఆస్తినష్టం

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు మేజర్ పంచాయతీ లోని బిట్1సచివాలయ పరిధి లోని రాపూరు టౌన్ లోని తూర్పు అగర్తకట్ట నివాసముంటున్న నిరు పేద లైన చల్లా యానా దులు రాపూరు లలిత, పల్లి లక్ష్మమ్మ రెండు కుటుంబాల పూరిళ్లు అగ్ని కి ఆహుతై పూర్తిగా దగ్ధం అయి మంచాలు, గుడ్డలు, సామానులన్నీ బూడిదై సుమారు 50 వేలు నష్టం వుం టుందని, నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు అభ్యర్థించారు.

## సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవం వేడుకలు

**విశాలాంధ్ర- నెల్లూరు:** అల్లూరు పేటలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిరం ప్రతిష్ఠింపజేసి 15 సంవత్సరాలు పూర్తిచేసుకుని 16 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మందిరంలో శుక్రవారం మందిర వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగునని సాయిబాబా మందిరం అర్చకులు కార్తీక్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు బాబా వారికి కాగడ హారతి తదుపరి అభిషేకము పూజా కార్యక్రమం 8 గం టలకు సాయి నామసంకీర్తన, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, నంతరం అన్నదానం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు సంధ్య హారతి 8-30 గంటలకు కు పల్లకీ సేవ 9-30 గంటలకు పవళింపుసేవ తదుపరి తీర్థ ప్రసాదాలు వినియోగం, భక్తులు అందరూ మందిర వార్షికోత్సవం జరిగే కార్యక్రమాలలో పాల్గొని బాబా దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.

# ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధంపై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర - బిట్రగుంట:** బోగోలు మండ లం కడ నూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజ నీరింగ్ కళాశాల లో గురువారం ర్యాగింగ్ , డ్రగ్స్ నిరోధం పై అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కావలి డి.ఎస్.పి ఎం వెంకటరమణ, కావలి రూరల్ సీఐ ఎం రాజేష్, తిప్ప ఎస్ఐ చిన్న బలరామయ్య పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వినియోగంపై అవగాహన కలిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ ఒక చిన్న పొరపాటు చేస్తే ఒక నిండు ప్రాణాన్ని బలి చేసినట్లు అవుతారని, డ్రగ్స్ బానిస అయితే జీవితాంతం ఎందుకు పనికి రాకుండా పోతారని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ చెడు సహవాసం చేయొద్దని, చెడు చేసే వాడిని మార్చటానికి ప్రయత్నం చేయాలని, ఆ కళాశాలలో చిన్నచిన్న పొరపాటు జరుగుతుంటే వాటిని కళాశాల యాజమాన్యానికి తప్పనిసరిగా తెలియ జేయాలని లేని పక్షంలో పోలీసు వారిని సంప్రదించాలని కూడా విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అంతకు ముందుగా రూరల్ సీఐ రాజేష్ మాట్లాడుతూ విద్యా సంస్థలలో ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. అమ్మాయిలు సమాజంలో ఎలా మెలగాలి? ఎలా ఫాలో కావాలి? వంటి ఎన్నో అంశాలపై ప్రతిదినం సమాజంలో జరుగుతున్న సందర్భాలను ఉదాహరణలతో వివరించారు. ప్రతి ఒక్కరూ 112 లేక 100 ఒంటి నంబర్లను ఎప్పుడు భద్రపరుచుకుని అవసరమై నప్పుడు ఫోన్ చేసి రక్షణ పొందాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి, ఏవో ఆర్వి రమణారెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవనిర్మాణ సేన లోకితరలి రండి..

### వ్యవస్థాపక రాష్ట్ర నాయకులు రాము, కుమార్

**విశాలాంధ్ర- నెల్లూరు సిటీ:** ఉత్సాహవంతులు, నవ నిర్మాణ సేన ఆశయ సాధనకు కృషిచేసే వారిని తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని నవ నిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తాళ్లురు రాము, జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్ సంయుక్తంగా పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని నవ నిర్మాణ సేన కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రధానంగా యువత ముందుకొచ్చి నవ నిర్మాణ సేన ఆశయాలు సాధిం చేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కిరణ్ అతని మిత్ర బృందం , శివ తదితరులు పెద్ద ఎత్తున నవ నిర్మాణ సేనలో చేరారని వారు ప్రకటించారు. యువత, విద్యావంతులు, మేధావులు, మహిళలు , అన్ని వర్గాల్లోని ప్రతిభావంతులు, విశ్రాంతి ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల, న్యాయ వాదులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు నవ నిర్మాణ సేనలో చేరి తమ సేవలను వినియోగిం చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కిన్నెర మాల కొండయ్య,మదన్, విజయ్, చిన్న, నవ నిర్మాణ సేన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాగా చదువుకొని పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలి

**విశాలాంధ్ర- కొండాపురం:** మండలం పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మండలంలోని గొట్టిగుండాలలోని విజయ దీపికా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేసిన విజయ దీపిక పుస్తకాలను స్థానిక ప్రధానోపాధ్యాయురాలు సులోచన దేవి తో కలిసి విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇంతవరకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలతోపాటు విజయ దీపిక పుస్తకాలను కూడా చదువుకొని మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు, మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లపైకి పందులు వదిలితే చర్యలు తప్పవు: కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు:** అల్లూరు రోడ్లపై పందులు తిరిగితే చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఫణి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నగర పంచాయతీ కార్యాలయంలో పందుల యాజమాన్యంతో సమావేశమై మాట్లాడుతూ పందులను తమ ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని రోడ్లపైకి వదిలితే చట్ట పరమైన చర్యలు తీసుకుని జరిమానా విధిస్తామని వారిని హెచ్చరించగా పందుల పెంపకం దారులు తమకు పది రోజులు గడువు ఇస్తే తాము పందులను అమ్మి వేసుకుంటామని వారు కమిషనర్ పనికుమారును కోరగా ఆయన వాళ్లకి వారు కోరినట్టు పది రోజులు మాత్రమే గడువు ఇస్తామని ఆ తర్వాత తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఐటీ విభాగం మర్రిపాడు అధ్యక్షులుగా కొప్పోలు

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మండలం రామానాయుడు పల్లి పంచాయతీ కి చెందిన వైసీపీ నేత కొప్పోలు వెంకటేశ్వర్లును వైసీపీ అధిష్టానం గుర్తించి జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు గా గురువారం నియమించింది. ఐటి విభాగం అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు మేకపాటి విక్రంరెడ్డికి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఐటీ విభాగం అధ్యక్షులు గా వెంకటేశ్వర్లు ఎంపిక కావడం తో మండల వైసీపీ నేతలు,కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# విజయమే లక్ష్యంగా పనిచేయండి

### - అనుమోలు వెంకటేశ్వర్లు

**విశాలాంధ్ర- పలేటివారిపాలెం:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని జేసీఎస్ మండల కన్వీనర్ అనుమో లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు కందుకూరి శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదే శాలతో పోలినేనిచెరువు సర్పంచ్ యాళ్ల సుబ్బరాజ్యం అధ్యక్షతన "మా నమ్మకం...నువ్వే జగన్ "కార్యక్రమంలో భాగంగా నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కార్యక్రమం గురువారం మండ లంలోని పోలినేనిచెరువు గ్రామం లో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి నూతనంగా నిర్మించ బడిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు మాట్లాడు తూ జగనన్న పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమపథకాలను సవివరంగా వివరించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని వారికి వివరించా లన్నారు. ముఖ్య మంత్రి గా జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అను గుణంగా పని చేస్తూ పార్టీ ప్రతిష్టతకు కృషి చేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని, ఎమ్మెల్యే గా మహిధ ర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత గృహ సారథులు కన్వీనర్లపైన ఉందన్నారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు స్టిక్కర్లు అంటించి వారి నుంచి మంచి రెస్పాన్స్ వచ్చేటట్లు చూసి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు రాని ఇంటికి ప్రభుత్వ పథకాలు వచ్చేటట్లు చేసే బాధ్యత మీ మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మీడియా అధికారప్రతినిధి పరిటాల వీరాస్వామి, యాళ్ల శివకుమార్ రెడ్డి, చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, కుంభాల క్రాంతి, ఇరుపని అంజయ్య, అనుమోలు వెంకట స్వామి, అనుమోలు లక్ష్మీనర సింహం, గుత్తా గోపి, ప్రగడ శ్రీనివా సులు పాల్గొన్నారు.

## పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి: వైసీపీ

**విశాలాంధ్ర-లింగసముద్రం:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సచివాలయం మండల కోఆర్డినేటర్ వరి కూటి కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా జడ్పీటీసి నళిని పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందు కూరి శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో మండల పరిధిలోని పెదపావని గ్రామంలో సర్పంచ్ మరియమ్మ అధ్యక్షతన "మా నమ్మకం.. నువ్వే జగన్ "కార్యక్రమంలో భాగంగా నూతనంగా నియమించ బడిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు అవగాహన కార్యక్రమం బుధవారం మండలంలోని పెదపావని గ్రామం లోఅవగాహన కార్యక్రమలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా నిర్మించబడిన సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమపథకాలను వివరించి గతప్రభుత్వానికి మనప్రభుత్వానికి వ్యత్యాసాన్ని వారికి వివరించాలని ఆమె తెలిపారు పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కార్యక్రమం అయినందున ప్రతి ఒక్కరు 2024 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యే గా మహిధర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత గృహసారథులు కన్వీనర్లపైన ఉందని అన్నారు ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు స్టిక్కర్లు అంటించి వారి నుంచి మంచి రెస్పాన్స్ వచ్చేటట్లు చూసి వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్ను ప్రసాద్ చిన్న పావని సర్పంచ్ దామ సీతా రామయ్య చీమల శీను బత్తిన మధు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా టిడిపి సమన్వయ కమిటీ సమావేశం

**విశాలాంధ్ర - నెల్లూరు సిటీ:** నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి షేక్. అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధులుగా పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మార్చి 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలు, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన, ఓటర్ల జాబితా పరిశీలన, సెక్షన్ ఇంచార్జ్ ల నియామకం, జిల్లాలో నెలకొని ఉన్న సమస్యలు - చేపట్టవలసిన ఆందోళన కార్యక్రమాలు అజెండాగా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ మాట్లాడారు కావలి నియోజక వర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కందుకూరు నియోజక వర్గ ఇన్చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షుడు జెడ్ శివప్రసాద్, కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల పరిశీలకులు బొమ్మి సురేంద్ర, దివి శివరాం, మాజీ ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు పాలిసెట్టి, టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల్ బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శులు జెన్ని రమణయ్య, దావా పెంచలరావు, మొగలి కల్లయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమానికి సేవాలందిస్తాను..

### - పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెల్లూరు జిల్లా రాజుపాలెం లోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో తూర్పు రాయలసీమ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ తనకు ఇంత మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకువచ్చిన ఉపాధ్యాయ వృత్తికి, తోటి ఉపాధ్యాయులకు నిస్వార్థంగా సేవాలందిం స్తానని చెప్పారు. 6 సంవత్సరాల పాటు ఒక మంచి వ్యక్తికి ఓటువేసి ఎమ్మెల్సీగా గెలిపించు కున్నామన్న భావనను ప్రతి ఒక్కరికీ కలుగచేస్తానన్నారు. ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పలువురు ,ఉపాధ్యాయులు, కళాశాల ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డికి అండగా పనిచేస్తామని తెలిపారు.

## కావలి లో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి: టిడిపి

**విశాలాంధ్ర - కావలి:** వైఎస్సార్ సిపి ప్రభుత్వంలో గత నాలుగేళ్ళుగా కావలి పట్టణంలో ఏమి అబివృద్ధి చేశారో తెలపాలని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. పట్టణంలోని 40వ వార్డులో బుధవారం రాత్రి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టిడిపి 30వ రోజు కార్యక్ర మాన్ని నిర్వహించారు. వార్డులోని చిరు వ్యాపారస్తులతో మాట్లాడుతూ... అందరికీ తినుబండారాలు పంచి పెడుతూ పార్టీ శ్రేణులు హల్చల్ చేశారు. ప్రజలు టిడిపి ఈసారి అధికారంలోకి వస్తుందని చెబుతూ.. మాలేపాటికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భగా ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ వార్డులోని సమస్యలను తెలుసుకున్నారు. వార్డులో ముఖ్యంగా పందులు, దోమలు డ్రైనేజీ వ్యవస్థ దారుణాతి దారుణంగా ఉందని వీటి వల్లే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ మొండి విధానాలపై జగన్ నిరంకుశ పాలనపై ప్రజలు విసిగిత్తిపోయి ఉన్న విషయాన్ని గమనిం చారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో ఈ కావలి పట్టణంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేసారో చెప్పాలని ప్రశ్నించారు. నియోజకవర్గంలో రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ దోచుకోవటం సరిపోయిందని, కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని తెలిపారు. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని స్లోగన్లు వినిపించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మనకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉండాలని... దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే అది ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ కిషోర్ బాబు, 40 వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇంచార్జ్ షేక్ రఫీ, వార్డు ముఖ్య నాయకులు రవి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, కావలి పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, పట్టణ పార్టీ మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, వెంకట్రావు, మహమ్మద్ హుస్సేన్, సయ్యద్ ఇస్మాయిల్, నలమోతు శ్రీనివాసులు, శీనయ్య, గద్దె కొండయ్య, సుబ్బారావు, శేఖర్, పార్టీ మహిళా నేతలు కొల్లూరు అశ్విని, షకీలా, లక్ష్మీదేవి, శారద, ఆనందమ్మ, మెహరున్నీసా, పఠాన్ అమీర్, హరీష్, గొట్టిపాటి రాము, అజయ్, మనోహర్, నాయబ్ రసూల్, కాకుమాని మాల్యాద్రి, హుస్సేన్, బాలాజీ పాల్గొన్నారు.

## వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడుగా శ్రావణ్ కుమార్

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా పి. శ్రావణ్ కుమార్ ను నియ మించారు. గత తొమ్మిదేళ్లుగా ఇదే పదవిలో ఆయన కొనసాగుతూ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఈ సారి సర్వేపల్లి నియోజకవర్గం నుంచి విద్యార్థి విభాగం రేసులో మరొకరు పేరు వినిపించినా వైసీపీ పెద్దలు మాత్రం విద్యార్థి విభాగం పనితీరు బాగా ఉండటంతో మరో సారి శ్రావణ్ కుమార్‌కి తిరిగి ఆ పదవిని అప్పగిస్తూ నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ మంత్రి నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతో ఈ పదవి దక్కించుకున్నారు.

## నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** శ్రీ వై.కె.ఆర్. అండ్‌కె ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు రెండు నెలలు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తో సువర్ణ అవకాశం లభించింది. యువత చదువుకున్న చదువులకు తగ్గ ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందుల తో సతమత మవుతున్న నిరుద్యోగులు కలిసివచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని నిర్వాహకులు కోరారు. నెల్లూరు జిల్లాలోని కోవూరులోని శ్రీ వై.కె.ఆర్.అండ్‌కె ప్రభుత్వ గవర్న మెంట్ డిగ్రీ కళాశాలలో, నిరుద్యోగ యువతీ యువకు లకు, ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సి.పి.లక్ష్మీప్రసూన తెలిపారు. టెన్త్, ఇంటర్ మీడియట్, డిగ్రీ పూర్తి చేసుకొన్న యువతకు స్కిల్ హబ్ ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ లో భాగంగా 'రిటైల్ సేల్స్ అసోసియేట్ గా రెండు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. అర్హులైన యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ ఫోను నెంబర్ 63015 29271 ద్వారా సమా చారం పొందవచ్చని తెలిపారు.

## ఆదాలకు మద్దతు కోసం గుంపులుగా జనం

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రూరల్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మద్దతు తెలి పేందుకు జనం గుంపులుగా తరలివస్తున్నారు. సన్మానాలు, సత్కారాలు చేసి సంతోషిస్తున్నారు. ఆదాల నివాసం వీరి కారణంగా కిక్కిరిసి ఉంటోంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కీలక నేతలు స్థానికులను అధిక సంఖ్యలో తీసుకువచ్చి మద్దతు తెలుపుతున్నారు. కల్లూరుపల్లి ప్రాంతానికి చెందిన కాటంరెడ్డి వివేకానంద రెడ్డి దాదాపు వంద మందికి పైగా స్థానికులతో కలిసి వచ్చారు. ఎంపీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిని పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో సత్కరించారు. అనంతరం విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డిని సత్కరించారు. ఒకటో డివిజన్ కార్పొరేటర్ నాగరాజు ఆధ్వర్యంలో నారాయణరెడ్డి పేటకు చెందిన చేనేత కార్మికులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని సత్కరించారు. తమ ప్రాంతంలోని కర్మ క్రతువుల భవనం అసంపూర్తిగా ఉందని, దానికి నిధులు కేటాయించాలని కోరారు. వెంటనే ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పందించి ఎంపీ నిధుల నుంచి 3 లక్షల రూపాయలను కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

## 28 లోపు ఈ కేవైసీ చేయించుకోవాలి

**విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:** ఏఎస్ పేట మండలంలోని రైతులు ప్రభుత్వం నుంచి అందే వివిధ రకాల పథకాలను పొందేందుకు ఈకేవైసీ చేయించుకో వాలని వ్యవసాయ అధికారి రజిని తెలిపారు. మండలంలో పంటలు సాగు చేసిన రైతు లు వారి పంటల వివరాలను తెలియజేసి నమో దు చేసుకోవాలన్నారు. ఈ కేవైసీ నమోదు చేసుకోనట్లయితే ప్రభుత్వం నుంచి వచ్చే వైయస్సార్ సున్నా వడ్డీ, ఇన్పుట్ సబ్సిడీ, మార్కెటింగ్ సదుపాయాలు రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని ఆమె తెలిపారు.అందువల్ల ఈనెలాఖరులోపు పంటలు సాగు చేసిన వారందరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - కావలి :** మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి గురు వారం జలదంకి మండలం కృష్ణాపాడు సర్పంచ్ డాకా గోపాల్ రెడ్డి కుమార్తె నలుగు కార్యక్రమం లో పాల్గొ న్నారు. నూతన వధువు ను ఆశీర్వదించారు. గ్రామంలోకి వంటేరు రాకతో సందడి వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున వైసిపి నాయకులు విచ్చేసి ఆయనకు స్వాగతం పలికారు. సరదాగా కాసేపు ఆయనతో ముచ్చటించారు.

## పలు కార్యక్రమాల్లో మాలేపాటి

**విశాలాంధ్ర - కావలి:** జిల్లా టీడీపి రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు సోదరుడు బొట్లగుంట వెంకయ్య ఉత్తరక్రియల కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు గురువారం పాల్గొన్నారు. వెంకయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, పట్టణ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు చిట్టబత్తిన మాల్యాద్రి, ద్రోణాదుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం గ్రామానికి చెందిన పోలవరపు నారాయణ ఉత్తర క్రియల కార్యక్రమంలో సుబ్బా నాయుడు పాల్గొని నారాయణ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడిపి నాయకులు మర్రి రవి, అరగల కృష్ణయ్య, తిరుపతి, పోన్నతి సుబ్రహ్మణ్యం, ఉప్పాల వెంకటేశ్వర్లు, కారికాటి పోలయ్య, రంగయ్య, పట్టికాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామానికి చెందిన మామిడాల వెంకయ్య ఉత్తరక్రియల కార్యక్రమంలో సుబ్బా నాయుడు పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడిపి ఉపాధ్యక్షుడు మామిడాల మధు, ఉలవపాళ్ళ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు

వేమిశెట్టి రమణయ్య పాల్గొ న్నారు. కావలి రూ ర ల్ మండలం సర్వాయ పాలెం పంచాయితీ పరిధి లోని మాతినవారిపాలెం గ్రామంలో పైడి శ్రీను గృహ ప్రవేశ కార్యక్ర మంలో సుబ్బానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో రూరల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎంపీటీసీ జంపాని శీన య్య, సందు వెంకయ్య, కోరా పొట్టియ్య, మన్నెం పొట్టియ్య, రామయ్య, పైండి పొట్టియ్య, సందు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సరఫరాకు పటిష్ట చర్యలు

### - సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీలనలో కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్:** రానున్న వేసవికాలం నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా మంచి నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. స్థానిక 31 వ డివిజన్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ రోడ్డులోని చవటగుంట, విజయలక్ష్మి నగర్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి చేయాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల నివారణా చర్యల్లో భాగంగా అన్ని డ్రైను కాలువల్లో ఆయిల్ బాల్స్ పిచికారీ చేయాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ పనులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ అందజేసిన చెత్త బుట్టలలో తడి, పొడి చెత్తను విడిగా తీసి ఉంచాలని, రీ సైక్లింగ్ విధానానికి ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని కమిషనర్ కోరారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు పనులను

వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను సందర్శించిన కమిషనర్ మంచినీటి సరఫరా పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు నీటిని సేకరించిన అనంతరం వివిధ విభాగాలలో జరుగుతున్న మంచినీటి శుద్ధి ప్రాసెసింగ్ విధానాలను కమిషనర్ గమనించారు. వేసవికాలంలో మంచినీటి సరఫరాలో తలెత్తే అంతరాయలపై ముందస్తుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ సూచించారు. మంచినీటి పరిశుభ్రతకు ప్రధాన ప్రాధాన్యత కల్పిస్తూ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను సిబ్బంది కచ్చితంగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సంపత్ కుమార్, సంజయ్, శేషగిరిరావు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోగోలు మండలంలో సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమా వేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో మండలపరిషత్ అధ్య క్షురాలు మేకల సుజాత ఆధ్వర్యం లో నిర్వహించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అన్ని ప్రభుత్వ శాఖల అధికారు లు వారివారి తాజాప్రగతి నివేదికలను చదివి వినిపిం చారు. వాటిపైఎలాంటి సమీక్ష జరగలేదు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపీడీవో గోవిందరావు, మండల ఉపాధ్యక్షురాలు మద్దిబోయినపద్మ , సొసైటీఅధ్యక్షుడు మాల్యాద్రి, గృహనిర్మాణం, తాగునీరు వ్యవసాయం విద్య వైద్యం రెవెన్యూ పొదు పు మహిళా శిశుసంక్షేమం జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండల వైసిపి నాయకులు సమావేశం

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు మండ ల వైసిపి నాయకులకు శుక్రవారం ఉదయం 9 గంటలకు రాపూరు మండ లంలోని వేపినాపిలో వైసిపి ప్రముఖు లు, సీనియర్ నాయకులు పాప కన్ను మధుసూదన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి ఆధ్వర్యం లో వారి ప్రత్యక్ష పర్య వేక్షణలో మండల నాయకులు సమా వేశం నిర్వహించనున్నట్లు రాపూరు మండల జెసిఎస్ కన్వీనర్ దందొలు లక్ష్మీ నారాయణ రెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఇంకా అందని జీతాలు

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఇంకా జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఎస్టీయూ నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజ మనోహర్, ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి నెల జీతాలు ఉపాధ్యాయులందరికీ పదవ తేదీ లోగా చెల్లించగా గుడ్లూరు హై స్కూల్ లో పనిచేస్తున్న తమకు మాత్రం ఇంకా చెల్లించలేదని, హౌసింగ్ లోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు, పర్సనల్ లోన్లు మొదలైనవి ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, కనీసం ఈనెల చివరికైనా చెల్లిస్తారో లేదో అని తీవ్ర మానసిక ఆందోళనతో గుడ్లూరు హైస్కూల్ ఉపాధ్యాయులు ఎస్టీయూ నెల్లూరు జిల్లా శాఖ దృష్టికి తీసుకువచ్చారు. నెల్లూరు జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు జీతాలు10,15 తేదీల్లోపే చెల్లించగా గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఫిబ్రవరి నెల చివరి వచ్చినా ఇంకా ఎందుకు చెల్లించలేదని ఆరా తీయగా గుడ్లూరు హై స్కూలు ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని వారు తెలిపారు. 6 నెలల ముందు సస్పెండ్ అయిన గుడ్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ జనవరి నెల 13వ తేదీన పాఠశాలలో జాయిన్ అయినప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే , కక్షపూరితంగా కావాలని జీతాల బిల్లులను సకాలంలో చెల్లించలేదని, తత్ఫలితంగానే హైస్కూల్ ఉపాధ్యాయులకు ఇప్పటివరకు జీతాలు చెల్లించలేదని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ఈ విధంగా ప్రధానోపాధ్యాయులు తమ సిబ్బందికి సకాలంలో జీతాలు రాకుండా చేయడం మంచి పద్ధతి కాదని, ఇలా మరోసారి జరిగితే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎస్టియు నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు రాజ మనోహర్, ఏడుకొండలు రాష్ట్ర కార్యదర్శి అశోక్ బాబు తెలిపారు.

## 13వ తేదీలోపు బియ్యం పంపిణీ చేయాలి: డిటి

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న బియ్యం పథకాన్ని ప్రతినెల 13వ తేదీల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ జగదీష్ తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతోనూ, వ్యాన్ డ్రైవర్ ల తో ను ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు, వ్యాన్ డ్రైవర్లు తమ సమస్య లను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ముత్తుకూరు మండల కేంద్రంలో ఉన్న రేషన్ షాపులకు ప్రభుత్వం అదనపు బియ్యాన్ని కూడా పంపాల్సిన అవసరం ఉందని డీలర్లు కోరారు. కృష్ణపట్నం పోర్టు లో పనిచేసేందుకై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ఇక్కడే నివాసం ఉంటూ పోర్టులో పనిచేసుకుంటున్న అనేకమంది ఉద్యోగులు, కార్మికులు స్థానికంగా ఉన్న రేషన్షాపుల నుండి బియ్యం తీసుకుని వెళుతున్నారని అందువల్ల స్థానికంగా రేషన్ కార్డు కలిగిన వారికి బియ్యం ప్రతినెల అందడం లేదని ఈ సమస్యను పరిష్కరించాలంటూ డిప్యూటీ తాసిల్దార్ దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే వ్యాన్ డ్రైవర్లు మాట్లాడుతూ తాము పంపిణీ చేసే క్రమంలో బియ్యం తగ్గుతున్నాయని ఆ భారం పడుతోందని దీని నివారించాలని ఆయన కోరారు. అలాగే వ్యాన్లు లేని చోట బియ్యం పంపిణీ ఎలా చేయాలన్న విషయంపై రెండు రోజుల్లో స్థానికంగా ఉన్న తాసిల్దార్ చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే ఒక రేషన్ షాపుకు బియ్యం తగ్గితే తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే మరొక షాపు నుండి బియ్యం తెచ్చుకునేలా సర్దుబాటు చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల 13వ తేదీ సాయంత్రంలోగా బియ్యం పంపిణీ పూర్తి చేయాలని పూర్తయిన వెంటనే తనకు మెసేజ్ పాస్ చేయాలంటూ ఆయన డీలర్లను, వ్యాన్ డ్రైవర్లను ఆదేశించారు.

## టిడ్కో గృహ రుణాల ప్రక్రియ వేగవంతం చేయండి: కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్:** పేదలందరికీ శాశ్వత గృహాలను అందజేసే ప్రక్రియలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకులనుంచి త్వరితగతిన రుణాలు మంజూరు చేయించాలని మెప్మా విభాగం, నగర పాలక సంస్థ హౌసింగ్ విభాగం అధికారులను కమిషనర్ హరిత సూచించారు. టిడ్కో గృహాలపై సమీక్ష సమావేశాన్ని కమిషనర్ కార్యా లయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారునికీ శాశ్వత గృహ హక్కు పథకం వర్తించడానికి అవసరమైన గృహ రుణాలను అందించి పేదల అభ్యున్నతికి సహకరించాలని కోరారు. అర్హులైన లబ్దిదారుల నివాసాలకు అధికారులు వెళ్లి బ్యాంకు రుణాలు తీసుకునేలా చైతన్య పరచాలని కమిషనర్ సూచించారు. రిజిస్ట్రేషన్ పనులు పూర్తయిన అన్ని గృహాలను విడతలవారీగా లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా టిడ్కో గృహాలతో పాటు జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మెప్మా పిడి రవీంద్ర బాబు, డి.సి.ఓ రామ సుబ్బారావు, నగర పాలక సంస్థ హౌసింగ్ అధికారులు సిద్ధిఖ్, సందీప్ పాల్గొన్నారు.

## బిలకూట క్షేత్ర బ్రహ్మోత్సవాలకు రండి..

### కలెక్టర్‌కు ఆహ్వానం

**విశాలాంధ్ర- బిట్రగుంట:** కలియుగ వైకుంఠ నాధుని సాక్షాత్కా రానికై బిలకూటంలో తపమా చరించిన నారదముని అభీష్టం మేరకు బోగోలు మండలం కొండ బిట్ర గుంటలోని బిలకూటక్షేత్ర ప్రసన్న వెంకటేశ్వర స్వామిగా అంగుష్టా కారంలోవెలసి, నారదమునీ శ్వరు నిచే ప్రతిష్టించ బడిన బిలకూటక్షేత్ర శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 2వతేదీనుండి8వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడనున్నాయి. 11వ శతాబ్దంలో చోళ రాజులచే నిర్మించబడి అతి ప్రాచీన చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రం లోని వెంకటేశ్వరస్వామి ప్రసన్న వదనంతో శంఖు చక్రాలు తారుమారుగా దర్శనమిస్తూ, మహిమాన్వితునిగా వాసికెక్కాడు. ఈ ఘనత వహించిన శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రావాలని, గురువారం కలెక్టర్ చక్రధరబాబుకు దేవస్థానం పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ముఖ్యకార్య నిర్వహణాధికారి అరవరాధా కృష్ణ ఆహ్వాన పత్రిక అందజేశారు. కావలి శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాభివృద్ధికి చేపడుతున్న కోనేరు నిర్మాణం, తూర్పు రాజగోపురం, రథశాల, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, ఆలయ ప్రాంగణం సుందరీకరణ, పనులు పూర్తయితే దేవస్థానం మరింత ఆధ్యాత్మికతను సంతరించుకుని శోభాయమానంగా వెలు గొందనుంది.

## జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా ముత్యం గౌడ్

**విశాలాంధ్ర-ముత్తుకూరు:** వైసిపి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షు లు గా నడవడి ముత్యం గౌడ్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సుమారు ఏడాది క్రితం నడవడి ముత్యం గౌడ్ నియామకాన్ని ప్రతి పాదిస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక పంపారు. వైసిపి నెల్లూరు జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ధ్రువీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి బుధవారం నిర్ణయం వెలువడింది. తన సేవలను గుర్తించి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తను ఈ పదవి వరించేలా చేశారని అందుకు ఆయనకు ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి లకు కూడా తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన తెలిపారు. జిల్లాలోని వైసిపి ట్రేడ్ యూనియన్ల బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా మోయిళ్ల గౌరి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** వైసీపీ జిల్లా మహిళా విభాగం జిల్లా అధ్యక్షు రాలుగా మోయిళ్ళ గౌరిని నియమిస్తూ పార్టీ అధిష్టానం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గత ఐదేళ్లుగా ఆమె వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా క్రియా శీలకంగా పనిచేస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 21 డివిజన్ కార్పొరేటర్ గా కార్పొరేషన్ ఎన్నికల్లో పొందారు. నూతనంగా రెండవసారి కూడా ఆమెను జిల్లా మహిళా అధ్యక్షు రాలుగా నియ మించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓదార్పు యాత్ర నుంచి నేటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంట నడుస్తు న్నామని పేర్కొన్నారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన వైసీపీ జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి, జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ కు ఆమె తన కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లపరెడ్డి శీనయ్య కు ఘన నివాళులు



**విశాలాంధ్ర -నెల్లూరు:** రాజకీయ కుటుంబం లో పుట్టి ప్రజా సేవకు అంకితం అయ్యి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు నెల్లూరు జిల్లా తో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం నిధులతో చేపట్టి కీర్తిని సంపాదించుకున్న నేత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కి, 30 వర్ధంతి ని పునస్కరించుకొని కోవూరు నియోజకవర్గం యువజన కమిటీ సభ్యులు ఆవుల వాసు ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ శీనయ్య ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన తనయుడు మాజీ మంత్రి, నల్లప రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అదే అడుగు జాడల్లో నడుస్తూ కోవూరు నియోజక వర్గం ఎమ్మెల్యే గా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలను ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకి చేరువ అయ్యి మన్ననలు పొందడం ప్రజలకి ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ నివాళులు నియోజకవర్గం లో పలు చోట్ల నిర్వహించారు.

## సీఎం జగన్ కు బడుగులంటే ప్రేమ: ఎంపీ

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** సీఎం జగన్మోహన్ రెడ్డికి బడుగు వర్గాలంటే ఎంతో ప్రేమని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొ న్నారు. ప్రస్తుతం 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తే, అందులో 14 మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు. కలి వెలపాలెంలో ఆహ్లాదకరంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా శాంతి ని ప్రోత్సహిస్తే, అభివృద్ధి దానంతటదే జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గతంలో సర్వేపల్లి నియోజక వర్గంలో ఈ ప్రాంతం ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేసామని గుర్తు చేసుకున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలో పోర్టు, పరిశ్రమలు తెచ్చామని చెప్పారు. అందువల్ల ఈ ప్రాంతం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నెల్లూరు నగరం కూడా అభివృద్ధి చవి చూసిందన్నారు. గతంలో రూరల్ ఎమ్మెల్యేకి తాను, విజయ కుమార్ రెడ్డి ఎన్నికల్లో ఆర్థికంగానూ, ఇతరత్రా సహకరిం చామని, అయినా మా పట్ల వివక్షత ప్రదర్శించాడని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముత్తుకూరుకు ఇంకొక రోడ్డు నిర్మాణం జరగనుందని, అలాగే నెల్లూరుకు రింగ్ రోడ్డు కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇదే జరిగితే ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పీ నిధులు, నా ఎంపీ నిధుల నుంచి అభివృద్ధి పనులకు కేటాయిస్తామని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో స్థానిక ప్రతినిధులు తమ ప్రేమాభిమానాలు వెల్లడించారు. తరత మ భేదాలు లేని వ్యక్తి ఆదాల ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. వర్గాలకు అతీతంగా, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ఆదాలకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించి, గత పరిస్థితులను, ప్రస్తుత పరిస్థితులను సమీక్షిం చారు. స్థానిక నేతలు అజయ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, కోసూరు కేశవులు, వెంకటేశ్వర్లు రెడ్డి, వీరారెడ్డి, రవీంద్రరెడ్డి, కిష్టయ్యతో పాటు నాలుగు గ్రామాల నుంచి అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమం లో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, సుధాకర్ యాదవ్, జివి ప్రసాద్, బట్టేబాటి నరేంద్ర రెడ్డి, అల్లాబక్షు, నరసింహారావు పాల్గొన్నారు.

## సకాలంలో రికవరీలు చేయాలి

**విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:** బ్యాంకు ల ద్వారా తీసుకున్న లింకేజీ రుణాలు స్త్రీ నిధి రుణాలు వాయిదాలు క్రమం తప్పకుండా చెల్లిం చాలని అందుకు లీడర్లు కృషి చేయాలని ఏరియా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు తెలి పారు. మండల సమాఖ్య ఈసీ మీటింగ్ అరుణమ్మ అధ్యక్షతన స్థానిక స్త్రీ శక్తి కార్యా లయంలో నిర్వహించారు. ఏరియా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు స్త్రీ నిధి మేనేజర్ జగన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏసీ మాట్లాడుతూ పొదుపు లీడర్లు వారి పరిధిలోని సభ్యులు తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. రుణాల రికవరీతోపాటు గ్రూపుల గ్రేడింగ్ బుక్ కీపింగ్ సక్రమంగా చేయాలన్నారు జీవనోపాదుల పెంపుదలకు ప్రభుత్వం పెరటి కోళ్ల పొట్టేళ్ల పెంపకం లాంటి పథకాలను సభ్యులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మండలంలో నిర్వహించనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మీద ఉన్నతి శ్రీనిధి రికవరీలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వివోలు ఎల్సి కేశవ్ పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికపై నీటి సరఫరా చేపట్టాలి

**విశాలాంధ్ర - కావలి :** పట్టణంలో వారం రోజుల నుండి నీటి సరఫరా జరగక నీటికి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మునిసి ప ల్ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండ టం దారుణమని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య విమర్శించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు పూర్తిగా నీటి సరఫరాను చేయాలన్నారు. పట్టణంలో చాలామంది పేదలు మున్సి పల్ నీళ్లను తాగి జీవనం సాగిస్తుం టారని, ప్రస్తుతం మున్సిపల్ అధికారులు రెండు రోజుల నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు చాలీచాలని నీళ్లు అని, ఎటు చాలని నీళ్లతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధికారుల చర్యలు నామమాత్రంగా ఉన్నాయన్నారు. పట్టణంలో చాలా చేతిపంపులు చెడిపోయి ఉన్నాయని, చెడిపోయిన చేతిపంపులను రిపేర్లు చేయలేదన్నారు. అంతేకాకుండా పైపులైన్స్ తరచుగా రిపేర్లు వస్తున్నందున ప్రజలకు సగం రోజులకు కూడా నీళ్లు అందడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా ఇప్పటికైనా వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి చెడిపోయిన బోర్లను వెంటనే రిపేర్లు చేయించి అవసరమైన దగ్గర కొత్త బోర్లను ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు పూర్తి నీటి సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో ఎక్కడికక్కడ ప్రజా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పార్టీలో చేరిన వారిని హృదయపూర్వక ఆహ్వానం: టిడిపి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నేటి నుంచి మీ ప్రతి బాధ, సంతోషంలో టీడీపీ భాగస్వా మ్యం అవుతుందని, అందరం కలిసి కట్టుగా పని చేసి పోరాడి రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమి కొట్టాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షు లు షేక్. అబ్దుల్ అజీజ్, మేకల మధు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి నాగళ్ల బాబూజీ, సిపిఎం నుంచి పాటి సుధా, కాకు మల్లికార్జున, శ్రీను, యాదగిరి లు, వారి మిత్రబృందం పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతి ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ లు చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వివిధ పార్టీల నేతలు నేడు టీడీపీ లో చేరడం సంతోషంగా ఉందని, టీడీపీ లో చేరిన వారికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నమని నేటి నుంచి మీ ప్రతి బాధలో, సంతోషం లో టీడీపీ భాగస్వామ్యం అవుతుందన్నారు. స్థానికంగా ఏ సమస్య వచ్చినా టీడీపీ వారు పరిష్కరిస్తారన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని తెలిపారు.రాబోయే రోజుల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేసుకుంటే తప్ప ఈ రాష్ట్రం బాగుపడదని, రాష్ట్ర ప్రజల కోసం వారి బిడ్డల భవిష్యత్తు కోసం సాయి శక్తుల కృషి చేయాలని అందుకు టీడీపీ ప్రతి ఒక్కరికి

అండగా ఉంటుందని తెలిపారు. అందరం కలిసి పోరాడి పని చేసి రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కావలినియోజకవర్గ ఇన్చా ర్జ్ మాలేపాటీ సుబ్బానాయుడు, నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర డాక్టర్ సెల్ అధ్యక్షుడు జెడ్ శివప్రసాద్, కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల పరిశీలకులు బొమ్మి సురేంద్ర, దివి శివరాం, మాజీ ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు పాలిసెట్టి, టిడిపి సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల్ బాబు యాదవ్ రాష్ట్రకార్యదర్శులు జెన్నీ రమణయ్య, దావా పెంచలరావు, మొగలి కల్లయ్య, భూ లక్ష్మి, రాజా నాయుడు, పెంచల్ నాయుడు, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, అల్లబక్షు, రమేష్ చౌదరి, గోదా పద్మ, కాపా భాస్కర్, జగన్, శేష రెడ్డి, నెల్లిపూడి సుధాకర్, భాస్కర్ పాల్గొన్నారు.